చంద్రబాబు పాపం.. ప్రజలకు తగలొద్దు



చిన్నమండెం : కదిరివాండ్లపల్లె రామాలయంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి



సిద్దవటం : నీలకంఠేశ్వరస్వామి ఆలయ ధ్వజస్తంభం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టిన నాయకులు



రాయచోటి టౌన్ : వెంకటేశ్వరస్వామి ఆలయంలో..



లక్కిరెడ్డిపల్లి : శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో..



గాలివీడు : కోదండ రామాలయంలో..

తిరుమల గొప్పదనం, లడ్డూ విశిష్టతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాశనం చేశారని.. ఆయన చేసిన పాపాలు ప్రజలకు తగలకుండా కాపాడాలి స్వామీ అంటూ.. వైఎస్సార్‌సీపీ నేతలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు వారు ఈ కార్యక్రమం చేపట్టారు. రాజంపేట క్లస్టర్ పరిధిలోని రాజంపేట, రాయచోటి, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

- తిరుమల లడ్డూపై అసత్య ప్రచారం తగదు
- దేవాలయాల్లో వైఎస్సార్‌సీపీ నేతల పూజలు

గాలివీడు : టీటీడీ లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసత్య ప్రచారం చేయడం తగదని మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్‌రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి అన్నారు. స్థానిక కోదండ రామాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలపై రాజకీయం తగదు

చిన్నమండెం : తిరుమలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజకీయం చేయడం తగదని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మల్లూరమ్మ ఆలయం, కదిరివాండ్లపల్లె రామాలయంలో ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు ముసల్‌రెడ్డి, లక్ష్మణరెడ్డి, ఎంపీటీసీ శ్యామ్‌చంద్ర, ఉపసర్పంచ్ పెద్దరెడ్డప్పరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదిరెడ్డి, చంద్రారెడ్డి, రమణారెడ్డి, ధర్మారెడ్డి, తిరుపాలయ్య, మల్లయ్య, రాఘవ, గురునాథ, వెంకటరమణ, రామచంద్ర, రమణ, సుధాకర్, నాగేశ్వర్, కిరణ్, అంజి, చిన్నరెడ్డి, సిద్దయ్య, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే..

సంబేపల్లె : ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్దన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మోటకట్ల శ్రీ వెంకట శివసాయి ఆలయంలో ఆయన ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివుని అభిషేకం, అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబరంరెడ్డి, మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి, అమరనాథ్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వి.వి రమణారెడ్డి, వి.వి ప్రతాప్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బానుమూర్తిరెడ్డి, సుధీర్‌రెడ్డి, ఆనందన్‌రెడ్డి, నాగరాజుయాదవ్, సర్పంచ్ రామచంద్ర, ఎంపీటీసీలు శ్రీధర్‌రెడ్డి, భద్రయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ అమలు ఏదీ?

రాయచోటి టౌన్ : కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు దాటినా మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక ఎస్ఎన్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామికి పాలాభిషేకం, పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి విజయ భాస్కర్, సంబేపల్లె జేసీఎస్ కన్వీనర్ వెంకట రమణారెడ్డి, కౌన్సిలర్ రియాజ్, మహేష్, జానం రవీంద్ర, ఈశ్వర్ ప్రసాద్, గువ్వల బుజ్జిబాబు, కో ఆప్షన్ సభ్యుడు అయ్యవారరెడ్డి, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, నాయకులు ఆనందరెడ్డి, గోపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, జిల్లా బీసీ నాయకులు సంజీవ, జగదీష్, సురేష్‌కుమార్‌రెడ్డి, శిబ్యాల బలిజపల్లె సాయి, నాగేంద్ర, సన్నీ, సురేష్, గువ్వల జగదీష్, రవి నాయకులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చండి

లక్కిరెడ్డిపల్లి : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేర్చాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని రామాపురం రోడ్డు మార్గంలోని నామాల గుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వారు అభిషేకం, పూజలు నిర్వహించారు. నామాల గుట్టపై ప్రతి మెట్టు, స్వామి వారి ఆలయాన్ని పాలతో శుద్ధి చేసి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు చెల్లు గంగరాజు తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే సుదర్శన్‌రెడ్డి అల్పాహార ప్రసాదాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, దస్తగిరి, జగన్‌మోహన్‌రెడ్డి, శంకర్ నాయుడు, సర్పంచ్‌లు జనార్దన్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మైనార్టీ నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు పాల్గొన్నారు.

నిందలు మోపడం సరికాదు

వీరబల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు తమ రాజకీయ మనుగడ కోసం శ్రీవారి ప్రసాదం, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపైన నిందలు మోపడం సరికాదని వైఎస్సార్ సీపీ మండల నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి, గాలివీటి వివేకానందరెడ్డి అన్నారు. వీరబల్లిలోని హరిహరాదుల దేవస్థానంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శివరాంగౌండ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మోడెం నాగభూషణం, సర్పంచ్‌లు తాటిగుట్ల నాగిరెడ్డి, గోపినాథ్‌రెడ్డి, నరసింహులు, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్లు సాదు రామాంజులరెడ్డి, తాటిగుట్ల అమర్నాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు మాదిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వీరబల్లి మండల జేసీఎస్ కన్వీనర్ నరేష్, మాదిరెడ్డి వెంకట్రామిరెడ్డి, తాటిగుట్ల విశ్వనాథ్‌రెడ్డి, బాడేపల్లి రవికుమార్, రఘునాథ్ గౌస్, అల్లాబకాష్, కొత్తవడ్డిపల్లి కృష్ణ పాల్గొన్నారు.

ఆ దేవదేవుడు శిక్షిస్తారు

సిద్దవటం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాజకీయ దురుద్దేశంతో ఆలయ పవిత్రతను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని, అటువంటి వారిని ఆ దేవదేవుడు శిక్షిస్తారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, మండల కన్వీనర్ సింగం నీలకంతారెడ్డి అన్నారు. రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు సిద్దవటం మండలం కనుమలోపల్లె గ్రామ సమీపంలోని శ్రీ ఉమాదేవి సహిత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో మహాశివలింగేశ్వరస్వామికి వైఎస్ఆర్‌సీపీ నాయకులు పూజలు చేశారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్‌రెడ్డి, ఉపమండలాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, శివయ్య, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కె.వి.సుబ్బయ్య, ఎల్లారెడ్డి, ఎం. శ్రీనివాసులరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్లు గోపాలస్వామి, కె.వి. సుబ్బారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ జిల్లా నాయకులు వల్లిబాన్, జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, మండల నాయకులు క్రిష్ణచైతన్య, జి.ఎల్లారెడ్డి, నిమ్మకాయల ప్రసాద్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, నరసింహారావు, ఎల్లయ్య, ఎం.వి.సుబ్బారెడ్డి, ఆనంద్‌రెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, వినోద్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించు దేవుడా..

సుండుపల్లె : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సద్బుద్ధి ప్రసాదించాలని దేవుడిని కోరినట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు అజయ్‌రెడ్డి, కన్వీనర్ రామస్వామిరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఆరెమ్మ దేవాలయంలో వారు అమ్మవారికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ రామజయచంద్ర, రెహమాన్ ఖాన్, చంద్రనాయక్, మహేష్‌రెడ్డి, చాన్‌బాషా పాల్గొన్నారు.

కల్తీ నెయ్యి వాడలేదు

రామాపురం : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడలేదని మాజీ ఎంపీపీ గడికోట జనార్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాల ప్రకారం మండల కేంద్రంలోని హరిహర ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సంబేపల్లె : మోటకట్ల శివాలయంలో..



వీరబల్లి : హరిహరాదుల దేవస్థానంలో..



సుండుపల్లె : ఆరెమ్మ దేవాలయంలో..



రామాపురం : హరిహర ఆలయంలో..

డైవర్షన్ పాలిటిక్స్.. బాబు నైజం

రైల్వేకోడూరు అర్బన్ : ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ జీవితంలో రాష్ట్రం, పేద ప్రజల గురించి పట్టించుకోకుండా కేవలం తన డైవర్షన్ పాలిటిక్స్‌కే ప్రాధాన్యం ఇస్తుంటారని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆయన శనివారం వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసత్యం ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ పరిపాలనలో జరిగే వైఫల్యాలను పక్కదోవ పట్టించాడానికి ప్రతి 3 నెలలకు ఒక రాజకీయం చేసి కాలం వెల్లబుచ్చుతూ ఉంటారని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకం, పోలవరం, సూపర్ సిక్స్ వంటి ప్రాధాన్య అంశాల నుంచి ప్రజలను పక్కదోవ పట్టించడానికి పవిత్రమైన తిరుమల లడ్డూ వివాదంతో రాష్ట్రంలో కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి కాలం వెల్లబుచ్చడానికి ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వెంకటేశ్వరస్వామి మీద భక్తి, నమ్మకం ఉంది కాబట్టే 3500 కిలోమీటర్ల పాదయాత్ర చేసేముందు మొక్కుకొని ముగిశాక మొక్కులు తీర్చుకొన్నారని తెలిపారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వస్తుంటే వివాదాలు చేయడం సిగ్గుచేటని తెలిపారు. సీబీఐకి కేసు ఇస్తే ఎక్కడ తిరుమల లడ్డూ వివాదం కూటమి ప్రభుత్వానికి చుట్టుకొంటుందని భయపడి సిట్‌కు ఇవ్వడంతోనే చంద్రబాబు నిజస్వరూపం తెలిసిందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్న పవన్‌కళ్యాణ్ దీక్షల పేరుతో పాలన నుంచి పక్కకు తప్పుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట అధ్యక్షులు ముస్తాక్, సీహెచ్ రమేష్, మండల నాగేంద్ర, నందాబాల, రౌఫ్, ఓబుల్‌రెడ్డి, రమణ, మారెళ్ళరాజేశ్వరి, ఆదామ్, జనార్ధన్‌రాజు, యలమాల మహేష్, మల్లి, రాజ, రఘు, గోపి తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

రాజంపేట టౌన్ : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. రాజకీయ లబ్ధి కోసం తిరుమల లడ్డూపై అసత్య ప్రచారం చేసిన చంద్రబాబునాయుడుకు సద్బుద్ధి కల్పించాలని కోరుతూ శనివారం రాజంపేట పట్టణం మన్నూరులోని ఉదయగిరి ఎల్లమ్మ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలుమార్లు తిరుమలకు వెళ్లారన్నారు. రాష్ట్రానికి సీఎంగా పని చేసిన వ్యక్తి వద్ద డిక్లరేషన్ కోరడం దుర్మార్గమన్నారు. ఒకపార్టీ అధినాయకుడిగా, మాజీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమలకు కానీ, మరోచోటికి గానీ వస్తే ఆ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు ఘన స్వాగతం పలకడం సర్వసాధారణమన్నారు. అయితే జగన్‌కు స్వాగతం పలకకూడదని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యమైన నాయకులకు పోలీసులు నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు నియంతృత్వ ధోరణి చూస్తుంటే అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా అనే అనుమానం కలుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, వివిధ విభాగాల కన్వీనర్లు జెనుగు కృష్ణారావు యాదవ్, డి.భాస్కర్‌రాజు, ఎన్.ఈశ్వరయ్య, వడ్డే రమణ, గడికోట సుబ్బారెడ్డి, గోపిరెడ్డి, సౌమిత్రి, పాపినేని విశ్వనాథ్‌రెడ్డి, గీతాల నరసింహారెడ్డి, మిర్యాల సురేఖ తదితరులు పాల్గొన్నారు.

నందలూరు : మండల పరిధి నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీలోని మారెమ్మ దేవాలయంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జెడ్పీటీసీ దాసరి పెంచలయ్య, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్, వైఎస్సార్‌సీపీ నాయకులు గడికోట వెంకటసుబ్బారెడ్డి, సిద్దవరం గోపిరెడ్డి, అరిగెల సౌమిత్రి, గీతాల నరసింహారెడ్డి, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, హస్తవరం సుబ్బరామిరెడ్డి, గుండు మల్లికార్జునరెడ్డి, మధురాజు, భాస్కర్ యాదవ్, ముమ్మడిశెట్టి సుధాకర్, మహబూబ్ బాషా, అరిగె హరిబాబు, పుత్తా శంకర్, నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, మోడపోతుల సుధా, నల్లతిమ్మాయపల్లి నరసారెడ్డి, మధు యాదవ్, నవాబ్ జాన్, లాయర్ షేక్, రాజశేఖర్‌రెడ్డి, విజయుడు, ఏలుమలై, ఆర్టీసీ నరసింహారెడ్డి, గంగిరెడ్డి, వార్డు మెంబర్ ఆదినారాయణ, కొర్లకుంట సుధాకర్, గుండ్లూరు కళ్యాణ్ రెడ్డి, ఎముక దుర్గయ్య, పాటూరు నరసింహారెడ్డి, దండు గోపి, పాపినేని విశ్వనాథరెడ్డి, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



రాజంపేట టౌన్ : ఎల్లమ్మ దేవాలయంలో పూజలో ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, నాయకులు

భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాటం


రాయచోటి అర్బన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి, ప్రజావ్యతిరేక విధానాలపై భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాటం చేస్తామని ఎస్ఎఫ్ఐ రాయచోటి పట్టణ అధ్యక్షుడు గురునాథ్ అన్నారు. భగత్‌సింగ్ 117వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకరయ్య, అధ్యాపకులు, ఎస్ఎఫ్ఐ నేతలు సతీష్, చందు, విద్యార్థినులు పాల్గొన్నారు.

- పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్, సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, సుధీర్‌కుమార్, ఏఐవైఎఫ్ నేతలు పాల్గొన్నారు.
- పట్టణంలోని వై.వి.నాగిరెడ్డి డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్, నేతలు నరసింహులు, తిరుమలయ్య, గణేష్, వెంకటేష్, ఆనంద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి : స్థానిక జూనియర్ కళాశాలలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ల శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఎస్వీ యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు సహదేవరెడ్డి, సుందర్‌రావు పాల్గొన్నారు.

పుల్లంపేట : బావికాడపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, ఉపాధ్యాయురాలు శాంత కుమారి, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

నివాళి



మధుసూదన్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

ఓబులవారిపల్లె : వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు జబ్బిరెడ్డి మధుసూదన్‌రెడ్డి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్‌పీ జయపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్రమణ్యంరెడ్డి, రైల్వేకోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, డీఆర్‌యూసీసీ మెంబర్ తల్లెం భరత్ కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదల విద్యాభివృద్ధికి కృషి

సుండుపల్లె : పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి రవీంద్రారెడ్డి విశేష కృషి చేశారని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. రవీంద్రారెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన తనయుడు, మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎర్రపురెడ్డి అజయ్‌రెడ్డి నిర్వహించారు. ఎంకేఆర్ జూనియర్ కళాశాలలోని రవీంద్రారెడ్డి విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మిన్నం రెడ్డి గంగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రామస్వామిరెడ్డి, చర్ల ధనుంజయరెడ్డి, సర్పంచ్ రామా జయచంద్ర, ఆనందరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రెహమాన్ ఖాన్, కళాశాల ప్రిన్సిపాల్ శైలజ తదితరులు పాల్గొన్నారు.



రవీంద్రారెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు